
విజయం
ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం
పేజీలు : 08
అక్షర సమరానికి నాంది..
సోమవారం /జులై 31 / 2023
https://vijayamdaily.com



# వస్తున్నా..?

## కొత్తగూడెమే నా అడ్డా.. ఇక్కడ నుంచే పోటీ చేస్తా

# నేనే ఎమ్మెల్యే



- నా జన్మభూమి కర్మభూమి కొత్తగూడెం
- సీఎం ఆదేశిస్తే, ప్రజలు ఆశీర్వదిస్తే కొత్తగూడెంకు ఎమ్మెల్యేనవుతా
- నా ప్రజలకు సేవ చేయాలనే ట్రస్ట్ స్థాపించా
- కొత్తగూడెంను బీసీలకు కేటాయించాలి
- విలేకర్ల సమావేశంలో హెల్త్ డైరెక్టర్ సంచలన వ్యాఖ్యలు

(కొత్తగూడెం-విజయం న్యూస్)

రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టర్ గడల శ్రీనివాస్ రావు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఆఫీసర్ గా పనిచేస్తున్న ఆయన రాజకీయ వ్యాఖ్యలు చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.. ఆయన రాజకీయ వ్యాఖ్యలు చేయడం ఇదేమి కొత్తకాకపోయినప్పటికి ప్రస్తుతం మరో అడుగు ముందుకు వేసి నేనే రాజు.. నేనే మంత్రి అన్నట్లుగా ప్రకటన చేయడం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారిందని చెప్పుకోవచ్చు. కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రంలో జీఎస్ఆర్ ట్రస్ అత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ రావు, ఆ తరువాత ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నేను పుట్టింది కొత్తగూడెం నియోజకవర్గంలో.. నేను పెరిగింది కొత్తగూడెం నియోజకవర్గంలో..

➤ వివరాలు 04లో..

## ప్రభుత్వ వైఫల్యాలే విద్యార్థులకు శాపాలు

- నవోదయ విద్యాలయంలో విద్యార్థి మరణించడం బాధాకరం
- ఆ గిరిజన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- విద్యార్థి కుటుంబంలో ఒకరికి నవోదయ విద్యాలయంలో ఉద్యోగ అవకాశం కల్పించాలి

➤ వివరాలు 02లో..

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
- పాలేరు నవోదయలో సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఎల్పీ నేత భట్టి





# భద్రాచలం సేఫ్

49.60అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం

నిన్న వరకు 56.80అడుగులకు చేరిన గోదావరి

మరింత తగ్గే అవకాశం ఉందంటున్న అధికారులు

## పూర్తిగా తగ్గుముఖం పట్టిన గోదావరి

➤ వివరాలు 02లో..

- తేరుకుంటున్న భద్రాచలం ముంపు గ్రామాలు
- పునరావాస కేంద్రాలోనే ఉన్న వేలాది మంది ప్రజలు
- ట్రాఫిక్ ఆంక్షలను తగ్గించిన పోలీసులు
- నీరు పూర్తిగా తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

# భద్రాచలం సేఫ్





(భద్రాచలం-విజయంన్యూస్)

వరుణదేవుడు కరుణించాడు.. గోదారమ్మ పేదల అర్థనాదాలను అర్థం చేసుకున్నట్లుంది.. అందుకే ఒక వైపు వర్షాలు పూర్తిగా తగ్గిపోగా, వరద భీభత్సం తగ్గుముఖం పట్టింది.. భద్రాద్రికి ముప్పు తప్పదని భావించిన సందర్భంలో భద్రాద్రిరామయ్య ప్రజలు బాసటగా నిలిచినట్లే కనిపిస్తోంది.. రోజుకో రూపంలో దోబూచలాడిన గోదారమ్మ ఉన్నఫలంగా 56.70 అడుగులకు చేరి 60 అడుగుల వైపు దూసుకెళ్లే ప్రయత్నం చేసింది.. గోదారమ్మ ఉగ్రరూపం చూస్తున్న సందర్భంలోనే వరుణదేవుడు కరుణించి వర్షాలను నిలిపేశాడు.గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురవకపోవడంతో గోదావరి చల్లబడింది. వరదల ఉధ్రుత్తి తగ్గుముఖం పట్టింది.. దీంతో భద్రాచలం సెఫ్ జోన్ లోకి వెళ్లింది.. భధ్రాద్రి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. పూర్తి వివరాల్లోకి వెళ్తే గత వారం రోజులుగా రాష్ట్రంలో ఎడతెరపలేకుండా వర్షాలు కురిశాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఫలితంగా రాష్ట్రంలో విరామం లేకుండా వర్షాలు కురిశాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రికార్డ్ స్థాయిలో 65 సెం.మీటర్ల వర్షం కురిసిందంటే ఈ ఏడాది ఎలాంటి వానలు పడ్డాయో అర్థం చేసుకోవచ్చు. ఏజెన్సీ గ్రామాల్లో కుంభవర్షం కురిసిందనే చెప్పాలి. 20 సెం.మీటర్ల నుంచి 40 సెం.మీటర్ల వర్షం వరకు కురిసింది. దీంతో ఎక్కడ చూసిన వరదలేవరదలు. చెరువులు, వాగులు, వంకలు బుంగలు పడ్డాయి. కట్టలు కొట్టుకపోయాయి. గ్రామాలన్ని జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ముఖ్యంగా గోదావరి పరివాహక గ్రామాలు మొత్తం జలదిగ్బందంలో చిక్కుకున్నాయి. ఊర్లకు ఊర్లనే ముంచేత్తాయి. దీంతో పదుల సంఖ్యలో ప్రజలు గోదావరిలో కలిసిపోయారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాను మాత్రం గోదావరి ముంచేత్తిందనే చెప్పాలి. దీంతో ఆ వరద అంతా గోదావరిపై పడింది. భద్రాచలం వద్ద పొట్టేత్తింది. శు క్రవారం అర్థరాత్రి వరకు గోదావరి భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధికారులను, ప్రజలను, ప్రభుత్వాన్ని వణికించిందనే చెప్పాలి. 71 అడుగుల వరద నీరు వచ్చినప్పుడైనా అంత టెన్షన్ పడని అధికారులు, ఈ సారి మాత్రం వేగంగా వస్తున్న వరదతాకిడికి గోదారమ్మ లేతదూడలా ఎగిరిగంతులేస్తుండటంతో ఏ జరుగుతుందోనన్న భయంతో వణికిపోయారు. దీంతో శనివారం రాత్రి సమాయానికి 56.70 అడుగుల వరకు వెళ్లిన గోదావరి ఆ తరువాత ఆదివారం తెల్లవారుజాము నుంచి తగ్గుముఖం పట్టింది. గంటగంటకు 10 పాయింట్లు తగ్గుతూ ఆదివారం రాత్రి 10గంటల సమాయానికి 49.60 అడుగులకు చేరింది. దీంతో అటు అధికారులు, ఇటు పోలీసులు, మరో వైపు ప్రజలు ఊపిరిపిల్చుకున్నారు. మూడవ ప్రమాద హెచ్చరికను అధికారులు విరమించుకున్నారు. 48 అడుగులకు రెండవ ప్రమాద హెచ్చరిక, 53 అడుగులు దాటితే మూడవ ప్రమాద హెచ్చరిక చేయనుండగా, ఇప్పటికే 49.60 అడుగులకు చేరడంతో మూడవ ప్రమాద హెచ్చరికను విరమించుకున్నారు. తెల్లవారుజామున సమయానికి 48 అడుగులకు తగ్గిపోతుందని అంచనా వేస్తున్న అధికారులు సోమవారం ఉదయం నాటికి రెండవ ప్రమాద హెచ్చరికను కూడా విరమించుకునే అవకాశం ఉంది.

### తేరుకుంటున్న ఊళు ..ఇండ్లకు చేరుతున్న జనం

గోదావరి శాంతించి తగ్గుముఖం పట్టడంతో ముంపు ప్రాంతాలన్ని తేరుకుంటున్నాయి. గోదావరి వెనక్కి వెళ్లిపోవడంతో గ్రామాల్లో వరద నీరు పూర్తిగా తగ్గుముఖం పట్టింది. దీంతో ఊళ్లకు ఊళ్లు నీటిభారీ నుంచి సేఫ్ గా బయటపడుతున్నాయి. దీంతో సురీక్షిత ప్రాంతాల్లో, పునరవాస కేంద్రాల్లో ఉండే ప్రజలందరు మెల్లమెళ్లగా తమ ఇండ్లకు చేరుకుంటున్నారు. తమ ఇడ్లను శుభ్రం చేసుకుంటున్నారు. అయితే జిల్లా కలెక్టర్ మాత్రం ప్రజలకు మరో హెచ్చరిక చేస్తున్నారు. ఎగువున చెరువులకు బుంగలు పడటం, కట్టలు తెగడంతో వరద మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రజలు రెండు రోజలు పాటు వరద పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు.వరద తగ్గుముఖం పట్టిన అధికారులు మాత్రం అప్రమత్తంగా ఉండాలని, ఆయా గ్రామాల్లో విధుల్లో ఉండలని సూచించారు. కానీ ప్రజలు మాత్రం ఇండ్లకు వెళ్లిపోతున్నారు. అయితే వరద ఏ క్షణమైనా పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వం 3ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, ఒక హెలికాప్టర్ ను భద్రాచలంలోనే ఉంచారు. ఇదిలా ఉండగా వరద తగ్గుముఖం పట్టడంతో రోడ్ల పై నుంచి వరద నీరు వెళ్లకపోవడంతో పోలీసులు ట్రాఫీక్ అంక్షలను కూడా తగ్గించారు. గతరెండు రోజుల క్రితం వరద రహదారులపై వెళ్లడంతో ఇరు ప్రాంతాలకు రాకపోకలను నిలిపివేశారు. వరద ఉధ్రుత్తి తగడంతో రాకపోకలను కొనసాగిస్తున్నట్లు తెలిసింది. మరీ గోదావరి ఇక తగ్గుముఖం పడుతుందా..? మళ్లీ దోబుచులాడుతుందా..? వేచి చూడాల్సిందే..?

# ప్రభుత్వ వైఫల్యాలే విద్యార్థులకు శాపాలు

(కూసుమంచి-విజయం న్యూస్)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, అధికారుల నిర్లక్ష్యమే విద్యార్థులకు శాపంగా మారుతున్నాయని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. విద్యార్థులను తమ పిల్లల కంటే ఎక్కువగా చూసుకోవాల్సిన అధ్యపకులు కార్మిక పనులు చెప్పడమే కాకుండా వారి ప్రాణాల మీదకు వచ్చే విధమైనటువంటి పనులు అప్పగించడం ముమ్మాటికి తప్పిదమేనని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా గిరిజన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. శనివారం రాత్రి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో ఫ్లెక్సిబోర్డును ఏర్పాటు చేస్తుండగా నలుగురు విద్యార్థులు విద్యుధాఘాతానికి గురై అస్వస్తతకు గురికావడం, అందులో హాలావత్ దుర్గనాగేందర్ అనే విద్యార్థి చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆదివారం పాలేరు నవోదయ విద్యాలయంను పరిశీలించారు. విద్యార్థులకు షాక్ తగిలిన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం నవోదయ విద్యాలయంలో చనిపోయిన విద్యార్థి చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. అనంతరం విద్యాలయంకు దర్యాప్తు కోసం వచ్చిన జాయింట్ డైరెక్టర్ తో, అలాగే ఇంచార్జ్ ప్రిన్సిపాల్ తో మాట్లాడారు. జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడోద్దని, విద్యార్థులను మన కన్నబిడ్డలకంటే ఎక్కువ చూసుకోవాలని కోరారు. నవోదయకు వచ్చేదంతా కడుపేదరికంతో ఉండే సామాన్యుల పిల్లలు మాత్రమేనని, వారు ఎన్నో ఆశలతో తమ బిడ్డలను నవోదయ విద్యాలయంకు పంపిస్తారని, అలాంటప్పుడు జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత అద్యాపకులపై ఉంటుందన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ నవోదయ లాంటి మంచి స్కూల్ లో విద్యార్థులు షాట్ సర్కిట్ కు గురికావడం, అందులో గిరిజన బిడ్డ దుర్గనాగేందర్ చనిపోవడం చాలా బాధాకరమని, ఆయన కుటుంబానికి ప్రగాడ సానుభూతి, సంతాపం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. చేతికందిన కొడుకు చనిపోవడంతో ఆ కుటుంబం, తల్లిదండ్రుల పరిస్థితి ఆలోచిస్తేనే చాలా బాధేస్తుందన్నారు. ఎన్ని కోట్లు ఇచ్చిన చేతికొచ్చిన బిడ్డను తీసుకరాలేమని, వారి కొడుకు లోటు తీర్చలేమన్నారు. అధ్యాపకులు, ప్రభుత్వ వైఫల్యం, జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపం విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. జిల్లా కలెక్టర్ నవోదయకు చైర్మన్ గా ఉన్నారని, ఆయన నిత్యం పర్యవేక్షణ చేస్తే ఇలాంటి సమస్య వచ్చి ఉండేది కాదన్నారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కూడా కొట్టోచ్చినట్లు కనిపిస్తుందని, భవిష్యత్ లో ఇలాంటి పరిణామాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతే కాకుండా బిడ్డను కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం కచ్చితంగా ఆదుకోవాలని రూ.20లక్షలను నష్టపరిహారం అందిస్తూ ఆయన కుటుంబంలో ఒకరికి నవోదయలో అర్హతకు తగిన ఉద్యోగాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవోదయ విద్యార్థి దుర్గనాగేందర్ చనిపోయిన విషయాన్ని తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆదివారం కూసుమంచి మండలంలోని కోక్యతండాలోని విద్యార్థి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, మహ్మద్ జావిద్, పుచ్చకాయల వీరభద్రం, వడ్డే నారాయణరావు, మొక్కా శేఖర్ గౌడ్, మహ్మద్ హాఫీజుద్దీన్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లిదండ్రులను ఓదార్చారు. వారికి మనోధైర్యాన్ని కల్పించారు. కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసాన్నిచ్చారు. అనంతరం పాలేరు నియోజకవర్గ నాయకులు, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు విద్యార్థి కుటుంబానికి రూ.10వేల అర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.అంజయ్య, మంకెన వాసు, యడవల్లిరాంరెడ్డి, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బెల్లంకొండ కిరణ్, మీరాసాహెబ్, బుచ్చా మాదవ్ రెడ్డి, చిలకబత్తిని రామారావు, బచ్చలకూర నాగరాజు, జెర్రిపోతుల అంజని, యడవల్లి నాగరాజు, గుగులోతు మోహన్ నాయక్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బానోతు వినోద, బానోతు సైదానాయక్, జగన్, చందర్ తదితరులు హాజరైయ్యారు.



# బోనాల వేడుకల్లో మాజీ ఎంపీ పొంగులేటి

**– బీజేపీ నుంచి కాంగ్రెస్ లోకి పలువురు చేరిక**

**– కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శ్రీనివాస రెడ్డి**

**(కంటోన్మెంట్/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):**

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవితో కలిసి సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్నానగర్ పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం జరిగిన శ్రావణ మాస బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు పొంగులేటికి ఘనస్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కారించారు. అనంతరం కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డు 2 (రసూల్ పుర)కు చెందిన బీజేపీ పార్టీ మాజీ వార్డు సభ్యుడు శ్యాంసన్ రాజును, ఆ పార్టీ నాయకులు స్వరూప మలిక్, తోకల బాలరాజు ను కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి పొంగులేటి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ మాయమాటలు చెప్పి రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిందని... రాబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు, దీవెనలతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తామన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు బహుమతిగా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవ రెడ్డి, సంజీవరావు, మురళీ, జెర్రిపోతులు సాయి, మారుతి గౌడ్, ఆస్గార్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో టెన్షన్..టెన్షన్

- అర్ధరాత్రి వరకు విద్యార్థి కుటుంబ సభ్యులతో చర్చలు
- ఆర్డీవో విచారణ.. ప్రిన్సిపాల్ సస్పెండ్
- విద్యాలయంలో విచారణ చేస్తున్న నవోదయ సమితి అసిస్టెంట్ డైరెక్టర్
- కన్నీటి పర్వంత నడుమ విద్యార్థికి అంత్యక్రియలు
- నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే కందాళ, కాంగ్రెస్ పార్టీ నాయకులు





(కూసుమంచి-విజయం న్యూస్)

పాలేరు నవోదయ విద్యాలయంలో విద్యుధాఘాతానికి హాలావత్ దుర్గనాగేందర్ మతి చెందగా, మరో ముగ్గురికి గాయాలైన సంఘటనలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేశారు. శనివారం అర్ధరాత్రి వరకు వారి ఆందోళన కొనసాగింది. విద్యార్థి చావుకు కారణమైన ప్రిన్సిపాల్ చంద్రబాబును సస్పెండ్ చేయాలని, విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అర్ధరాత్రి అయిన స్పందన రాకపోవడంతో గిరిజన యువకులు నవోదయ విద్యాలయంపై దాడి చేసే ప్రయత్నం చేశారు. కూసుమంచి సీఐ జితేందర్ రెడ్డి, ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించి ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అనంతరం ఆర్డీవో వచ్చి దర్యాప్తు చేయగా, విద్యార్థులతో పారిశుధ్య పనులు చేయిస్తున్నారని, ప్రిన్సిపాల్ కావాలనే ఇంట్రస్ట్ చూపిస్తున్నట్లు తెలిసిందని, అందుకు గాను ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్లనే ఈ ఘటన జరిగిందని, ఆయన్నే పూర్తి బాధ్యతగా చూపిస్తూ సస్పెండ్ చేసే విధంగా జిల్లా కలెక్టర్, నవోదయ విద్యాలయ చైర్మన్ వి.పి.గౌతమ్ కు లేఖను రాస్తున్నాని తెలిపారు. అనంతరం ఆర్డీవో, తహసీల్దార్ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. తెల్లవార్లు చర్చలు జరపగా విద్యార్థి కుటుంబానికి ఒక ఉద్యోగం, కొంత అర్థిక సహాయం అందిస్తామని హామినివ్వగా కుటుంబ సభ్యులు, బందువులు ఆందోళన విరమించారు. అనంతరం విద్యార్థి మ్రుతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించి, శవపరీక్ష అనంతరం కూసుమంచి తీసుకొచ్చారు.

### నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు

పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యాధుఘాతానికి మతి చెందిన కోక్యతండాకు చెందిన హాలావత్ దుర్గనాగేందర్ అంత్యక్రీయలు కన్నీటిపర్వంతం నడుమ ఆదివారం ఆయన స్వగ్రామం కోక్యతండాలో జరిగాయి. కూసుమంచిలో నివాసం ఉంటుండగా ఆదివారం ఉదయం వారి నివాసం వద్ద బౌతికదేహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్నపాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధానకార్యదర్శి ఎండీ.ఆసీఫ్ పాషా విద్యార్థి బౌతికదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. సంఘటన వివరాలను కుటుంబ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. తక్షణ సహాయంగా రూ.20వేలను అందించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, యువజన నాయకు రాంరెడ్డి చరణ్ రెడ్డి, రాష్ట్ర అధికారప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మహిళ నాయకురాలు రామసహాయం మాదవిరెడ్డి, హాఫీజుద్దీన్, అంజయ్య, వాసు, రాంరెడ్డి, వెంకన్న, కిరణ్, రమేష్ రెడ్డి, నాగరాజు, అంజని, మోహన్, అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, మీరా, రామారావు, మంచానాయక్ తదితరులు నివాళ్లు అర్పించారు. రాయల నాగేశ్వరరావు రూ.10వేలు, చరణ్ రెడ్డి రూ.10వేలు అర్థిక సహాయం చేయగా, అర్థికంగా సహాయాన్ని అందిస్తామని మాదవిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి హామినిచ్చారు. వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కోక్యతండాలో బందువుల సమక్షంలో అంత్యక్రియలను చేపట్టారు.

# కూసుమంచిలో పర్యటించిన రాయల

### పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

(కూసుమంచి-విజయం న్యూస్)

కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటించారు. పాలేరు గ్రామంలోని నవోదయ విద్యాలయంలో విద్యాధాఘాతానికి హాలావత్ దుర్గనాగేందర్ చనిపోగా, ఆయన స్వగ్రామమైన కోక్యతండాకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు బౌతికకాయానికి నివాళ్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే లోక్యాతండా గ్రామ పంచాయితీ కోత్తతండా గ్రామంలో మరణించిన వాడిత్య సురేష్ పార్థివ దేహానికి టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పూల మాలలు వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..అలాగే గురవాయిగూడెం గ్రామంలో మరణించిన కె.రాకేష్ పార్థివ దేహానికి టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పూల మాలలు వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జుజ్జులరావుపేట గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మరణించిన శ్రీరాములు ఉప్పయ్య యాదవ్ చిత్ర పటానికి టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో హాఫీజుద్దీన్, అంజయ్య, వాసు, రాంరెడ్డి, వెంకన్న, కిరణ్, రమేష్ రెడ్డి, నాగరాజు, అంజని, మోహన్, మీరా, రామారావు,మంచానాయక్, మాదవ్ రెడ్డి, నాగయ్య, సైదానాయక్ తదితరులు నివాళ్లు అర్పించారు.



**నూతన వధూవరులను ఆశీర్వదించిన రాయల**

నేలకొండపల్లి మండలం కోరుట్లగూడెం గ్రామంలో బచ్చలికూరి ప్రసాద్-సీతారావమ్మ ల కుమారుని వివాహా వేడుకలలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు గారు పాల్గొని నూతన వధూవరులు బచ్చలికూరి శ్రీకాంత్-భార్గవి లనూ ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, మంకెన వాసు, హాఫీజ్ ద్దీన్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, గుగులోతు మోహన్, బెల్లంకొండ కిరణ్, పల్లెబోయిన శ్రీనివాస్ యాదవ్, యడవల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.





# సీఎంఆర్ఎఫ్ పేదలకు ఆర్థిక భరోసా

### - ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

### - రూ. 28 లక్షల చెక్కులు అందజేత

ఖమ్మం, జూలై, 30 (విజయం న్యూస్)

అనారోగ్యం పాలై మెరుగైన వైద్యం చేయించుకోడానికి ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఈ పథకాన్ని అర్హులైన ప్రతి నిరుపేద వినియోగించుకోవాలని కోరారు. తన సిఫారసు మేరకు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్ర పంపిణీ చేశారు. సుమారు 23 మందికి 18 లక్షల రూపాయల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకో మెడికల్ కాలేజీ... నియోజకవర్గానికి ఓ సర్కారు ఆసుపత్రులను కట్టిస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు రెండు మెడికల్ కాలేజీలు.. నియోజకవర్గానికో డయాలిసిస్ సెంటర్ వచ్చిందని అన్నారు. జిల్లాలో ఎవరికి ఏ ఆరోగ్య సమస్య వచ్చినా.. ప్రతిదానికి హైదరాబాద్ కు వెళ్లాల్సిన పనిలేకుండానే మన జిల్లా ప్రధానాసుపత్రిలోనే అన్ని సేవలు అందుతున్నాయని చెప్పారు. నిత్యం పేదల గురించి ఆలోచించే కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రిని తిరిగి మూడో సారి గెలిపించుకోవాలని ఎంపీ రవిచంద్ర కోరారు. కార్యక్రమంలో బొమ్మెర రాంమూర్తి, ఆకుల గాంధీ, లింగాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ మారణకాండను నిరసిస్తూ భరోసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మంలో శాంతి ర్యాలీ




- ఈ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎంపీ విహెచ్ హనుమంతరావు
- ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిపిసిసి సభ్యులు మహమ్మద్ జావిద్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

మణిపూర్ రాష్ట్రంలో కొందరు చేస్తున్న మతతత్వ రాజకీయ కారణాలకు ఆ రావణకాష్టంగా మారిందని, భారతదేశం తలదించుకునే విధంగా ఆ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ వి.హనుమంత్ రావు ఆరోపించారు. మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండను నిరసిస్తూ భరోసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం నుంచి జడ్పీసెంటర్ వరకు శాంతిర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ వి.హనుమంత్ రావు, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం.డీ.జావిద్ లు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా విహెచ్ హనుమంతరావు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మణిపూర్ రావణ కాష్టంగా మారి యావత్ మానవజాతి తలదించుకునే పరిస్థితులు మన భారత దేశంలో నెలకొన్న విషయం మీ అందరికీ విధితమే.. జాతుల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి స్వార్థ రాజకీయాలకు మణిపూర్ ప్రజలను అష్ట కష్టాలు గురిచేస్తూ మారణ హెూమం వైపు బలవంతంగా మన దేశ ప్రజల జీవితాలను నెట్టి వెయ్యబడుతున్నాయి అనే విషయాన్ని మణిపూర్ ఘటనతో మన అందరికి స్పష్టంగా అర్థం అయిందన్నారు. హత్యాకాండ, స్త్రీలకు అవమానాలు అవహేళనలు, లూటీలు, గృహాల దహనాలు మరియు అత్యాచారాలు వంటివి ఘోర నేరాలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వమే ప్రేక్షక పాత్ర పోషిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం అన్ని విషయాలు తెలిసిన అక్కడి మారణ కాండను ఆపకుండా తన బాధ్యతను విస్మరించిందన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ జావిద్ మాట్లాడుతూ కులమతాలకు రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొలపాలని, మణిపూర్‌లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం తొందరగా శాంతించపరచాలని కోల్పోయిన అభాగ్యుల కుటుంబాలకు బాసటగా నిలిచి అన్ని వర్గాల ప్రజలు ధైర్యం నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు మూజహిద్ హుస్సేన్, రాష్ట్ర మైనారిటీ నాయకులు బిహెచ్ రబ్బానీ, విడిఐ జయరాజ్ సీ ఎస్ఐచర్చ్ సెక్రటరీ మెంబర్లు, గుడిసె ఫ్రాన్సిస్, మార్టిన్, జిల్లా కిసాన్ సెల్ ఉపా అధ్యక్షులు కొంటేముక్కుల నాగేశ్వరరావు, మారం కరుణాకర్ రెడ్డి, ఏలూరి రవికుమార్,మైనారిటీ సెల్ నగర అధ్యక్షుడు అబ్బాస్ బెగ్, సెవాదల్ నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్, సయ్యద్ మహమూద్, షేక్ వసీం,సయ్యద్ ముజహిద్, అబ్దుల్ అహద్, జాహిర్,బండి నాగేశ్వరరావు, ఖైసర్, ఖాదర్ బాబా, తది తరులు పాల్గొన్నారు.



# నిర్మాణ లోపంతో కూలిన రైల్వే అండర్ బ్రిడ్జి

## కూలీన బ్రిడ్జి గోడలను పరిశీలించిన సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు

**(చింతకాని/ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని అనంత సాగర్-పందిలపల్లి గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ లోపం వలన సైడ్ గోడలు కుప్ప కూలీ దారికి అడ్డంగా పడ్డాయి. బ్రిడ్జి కూలిన విషయం తెలుసుకున్న సీఎల్పీనేత, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం అకస్మీకంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఎందువలన కూలింది,నిర్మాణం లో ఏమైనా లోపాలు ఉన్నాయి అని వారిని అడిగి తెలుసుకున్నారు... సంబధిత కాంట్రాక్టర్ మీద చర్యలు తీసుకొని తక్షణమే మరమత్తులు చేయాలని వారిని ఆదేశించారు..

# వస్తున్నా..? నేనే ఎమ్మెల్యే..?

(మొదటిపేజీ తరువాయి..)

నేను చచ్చిన ఇక్కడే పోతా..? నాజన్మ భూమి.. నా కర్మ భూమి కూడా కొత్తగూడెం అవుతుందని అద్భుతమైన సినిమా డైలాగ్స్ ను వాడారు. అంతే కాకుండా మరో సంచలన కామెంట్ చేశారు. నేను అతి త్వరలోనే రాజకీయంలోకి వస్తున్నానని, కొత్తగూడెం నుంచి పోటీ చేస్తున్నానని ప్రకటన చేశారు. సీఎం కేసీఆర్ ఆదేశిస్తే, కొత్తగూడెం ప్రజలు ఆశీర్వదిస్తే 2023 ఎన్నికల్లో నేనే ఎమ్మెల్యేనవుతానని సంచలన ప్రకటన చేశారు. నా కొత్తగూడెం ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేకుండా సేవాకార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. నేను ముషీరాబాద్ నుంచి పోటీ చేస్తానంటూ మీడియాలో, సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను నమ్మవద్దన్నారు. నేను పుట్టిన ప్రాంతం నా జన్మభూమి కర్మభూమి కొత్తగూడెమేనని, కొత్తగూడెం నుంచి పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాల్లో ఏడు నియోజకవర్గాలు ఎస్సీ, ఎస్టీ లకు కేటాయిస్తే మూడు జనరల్ స్థానాలు ఉన్నాయని తెలిపారు. పాలేరు,ఖమ్మం, కొత్తగూడెం మూడు జనరల్ అసెంబ్లీ స్థానాలుండగా, అందులో పాలేరు, ఖమ్మంలో ఓసీలు పోటీ పడుతున్నారని తెలిపారు. అందుకే కొత్తగూడెంను బీసీలకు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నరు. ప్రస్తుతం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జలగం వెంకట్రావ్ పంచాయతీ నా పరిధిలో లేదని, అది కోర్టు పరిధి కాబట్టి, దాని గురించి నేను మాట్లాడనని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో బీసీ, ఎస్సీ,ఎస్టీలు 85 శాతం మంది ఉన్నారని, కొత్తగూడెం నియోజకవర్గంలో బీసీలకు అవకాశం ఇవ్వాలన్నారు.

# ఎప్పుడోచ్చాం కాదన్నయ్య.. బుల్లెట్ దిగిందా..?

గడల శ్రీనివాస్ రావు మరో అసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన అచ్చు సినిమా డైలాగ్ లతో ఆకట్టుకున్నారు. శనివారం వచ్చి ఆదివారం పోతాడని కొంతమంది మాట్లాడుతున్నారు, సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.. ఎప్పుడు వచ్చామా అన్నది కాదు అన్నయ్య.. బుల్లెట్ దిగిందా లేదా అంటూ సినిమా డైలాగు చెప్పి కార్యకర్తలను, అభిమానులు ఉత్సహపరిచారు. సరైన సమయంలో బుల్లెట్ దిగుతుందన్నారు. ప్రజల కోసం మరిన్ని సేవాకార్యక్రమాలు చేస్తానని, అలాగే ఆగస్టు 5 నుంచి గడపగడపకు గడల కార్యక్రమం ప్రారంభిస్తాననని ప్రకటన చేశారు. ఎవరికి బయపడేది లేదని, కచ్చితంగా రాజకీయ ప్రకటన చేస్తానని హామినిచ్చారు. వస్తున్నాను.. అతి త్వరలోనే రాజకీయ ప్రవేశం చేస్తానని ప్రకటించారు. ప్రజలందరు ఆశీర్వదిస్తారనే అనుకుంటున్నానని అన్నారు.

# హైవే వలన భూములు కోల్పోతున్నం

- పోలీసు బలగాలతోబలవంతపు భూసేకరణ..
- మమ్మల్ని కాపాడండి.. మా భూములు రక్షించండి
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు మొరపెట్టుకున్న జాతీయ రహదారి భూ నిర్వాహిసుతులు
- రైతులతో కలిసి పనులు పరిశీలించిన సిఎల్పీ నేత భట్టి విక్రమార్కమల్లు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

అమరావతి-నాగపూర్, ఖమ్మం-దేవర పల్లి జాతీయ రహదారి రోడ్డుల విస్తరణ కారణంగా సాగు భూములను కోల్పోతు న్నాం, ఖమ్మం నగరంకు దగ్గరగా ఉన్న భూములు కోట్లలో పలుకుతుంటే, ప్రభుత్వం లక్షల్లో నష్టపరిహారం ఇచ్చేం దుకు సిద్దమైంది, మేము ఇవ్వం అని మొత్తుకుంటున్న పోలీస్ బలగాలతో బలవ ంతపు భూసేకరణ జరుగుతుంది. మా భూ ములను కాపాడండి.. మమ్మల్ని రక్షించా లని హైవే కోసం భూమి కోల్పోతున్న రైతులతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు మొరపెట్టుకున్నారు. ఆదివారం సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను హైవే బాధిత రైతులు కలిసి తమ సమస్యలను వివరించారు. రైతులు సిఎల్పీ నేత దృష్టికి పలు సమస్యలు తీసుక వచ్చారు.. విలువ గల భూములకు తక్కువ రేటు ఇస్తున్నారు అని, బావులకు, పొలాల్లో రైతులు వేసుకున్న పైపు లైన్లుకు ఎటువంటి నష్టపరిహారం అందించడం లేదని చెప్పారు. ఖమ్మం నుండి వివిధ గ్రామాలకు వెళ్ళే దారుల వద్ద అండర్ పాస్ ఏర్పాట్లు చేయాలని,అలాగే సర్వీస్ రోడ్లు కూడా వేయాలని కోరారు.. రైతులమైన మాకు కనీస గౌరవం ఇవ్వకుండా పోలీసు బలగాలను పెట్టి బలవంతంగా తమ భూ ములు లాకున్నరని భట్టి విక్రమార్కకు రైతు లు తమ గోడు వెళ్లబోసుకున్నారు. దీంతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క స్పందించి రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్క మల్లు వందనం-కోదుమూరు వద్ద హైవే పనులను రైతుల తో కలిసి పరిశీలించారు. అక్కడ నుండే ప్రాజెక్ట్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ తో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఉన్నత అధికారులతో మాట్లాడి వీలైనంత వరకు మీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా రైతులకు



భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. అవసర మైతే అసెంబ్లీలో చర్చిస్తానని, రైతులకు మేలు చేసే విధంగా ప్రయత్నం చేస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగరకమిటీ అధ్యక్షుడు మహ్మద్ జావిద్, రాయల నాగేశ్వరరావు, పుచ్చకాలయ వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, వడ్డె నారాయణరావు, బుల్లెట్ బాబు తదితరులు హాజరైయ్యారు.